తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గర్షం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
20 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 46
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## లష్కర్ బోనాలకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

హైదరాబాద్,
సికింద్రాబాద్ మహంకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని సిఎం రేవంత్ రెడ్డిని కమిటీ కోరింది. ఈమేరకు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సికింద్రాబాద్ మహంకాళి బోనాల ఉత్సవాలకు ఆహ్వానించింది. ఆలయ అర్చకులు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, తదితరులు సిఎంను కలిసిన వారిలో ఉన్నారు.





# జల దిగ్బంధంలో 14 గ్రామాలు

- ఇరు తెలుగు రాష్ట్రాల అధికారుల నిర్లక్ష్యం
- నిధుల కేటాయింపులో ముందుకు రాని ప్రభుత్వాలు
- పెద్దవాగు కట్ట తెగడంతో భారీగా నష్టం






తరంగాలు-ఖమ్మం,
ఖమ్మం జిల్లాలో పెద్దవాగు ప్రాజెక్టు భద్రత, నిర్వహణ విషయంలో గోదావరి బోర్డు చాలా రోజులుగా అప్రమత్తం చేస్తూన్నా నాటి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు పెద్ద విపత్తే జరిగింది. వాగు కట్ట తెగి పోవడంతో నీరు కిందికి పోవడంతో పాటు భారీ నష్టం వాటిల్లింది. పూర్తిస్థాయి మరమ్మతులు, ఆధునికీకరణకు నిధులు కేటాయించాలంటూ పలుమార్లు లేఖలు రాసినా ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి జగన్ ప్రభుత్వం పూర్తిగా పెడచెవిన -మిగతా 2 లో



## రైతును రాజు చేసిన ఘనత కేసీఆర్‌దే

- నేక పథకాలతో వారికి అండగా నిలిచారు
- ఇప్పుడే రైతులు నానా యాతన పడుతున్నారు
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

తరంగాలు-హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతును రాజు చేశారు. దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్‌దేనని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రెండు దఫాలుగా పంటల రుణమాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతుకు, అతని కుటుంబానికి ఆర్థిక -మిగతా 2 లో



## తెలంగాణలో గ్రూప్-2, 3 పరీక్షల వాయిదా

ప్రభుత్వం అంగీకరించిందన్న ఎంపి మల్లు రవి


హైదరాబాద్,
తెలంగాణలో గ్రూప్-2, 3 పరీక్షల వాయిదాకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని ఎంపీ మల్లు రవి తెలిపారు. పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం త్వరలో తేదీలు ప్రకటిస్తుందని చెప్పారు. డిసెంబరులో గ్రూప్-2 నిర్వహణకు ప్రభుత్వం అంగీకరించిందని చర్చల్లో పాల్గొన్న అభ్యర్థులు వెల్లడించారు. గ్రూప్-2 పోస్టుల పెంపుపై ప్రభుత్వం సానుకూలంగా -మిగతా 2 లో

## ఉజ్జయిని మహంకాళి బోనాలకు భారీగా ఏర్పాట్లు

- ఆది,సోమవారాల్లో రెండ్రజోలు బోనాల ఉత్సవాలు
- 1500 మంది పోలీసులతో భారీగా బందోబస్తు
- మహిళ భద్రత కోసం షీ టీంల గస్తీ
- క్యూ లైన్లలో కలిపి మొత్తం 100 సీసీ కెమెరాలు
- హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడి



తరంగాలు-హైదరాబాద్,
సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ చెప్పారు. 21,22న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు జరగనున్నాయని తెలిపారు. ఆదివారం మహంకాళి బోనాలు,ఆ తర్వాత రోజు రంగం, అంబారీ కార్యక్రమం ఉంటుందన్నారు. బోనాల జాతర సందర్భంగా ఈ సారి నెల రోజుల నుంచి ఏర్పాట్లపై కసరత్తు చేశామని చెప్పారు. మహంకాళి బోనాలకు 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. టెంపుల్ చుట్టూ పక్కల క్యూ లైన్లలో కలిపి మొత్తం 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని డీసీపీ రష్మి పెరుమాళ్ వెల్లడించారు. మహిళ భద్రత -మిగతా 2 లో



## హైడ్రా ఛైర్మన్‌గా సిఎం రేవంత్ రెడ్డి

హైడ్రా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

హైదరాబాద్,
ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు,విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా( హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్) ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించ నున్నారు. సభ్యులుగా రెవెన్యూ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి ,హైదరాబాద్ మంత్రులు వీరితో పాటు సీఎస్, డీజీపీ, ప్రిన్సిపల్ సెక్రటరీ జీహెచ్ఎంసీ మేయర్ -మిగతా 2 లో

## బీసీ జనగణన తరవాతే పంచాయతీ ఎన్నికలు



- నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకోం
- బిఆర్ఎస్ చచ్చిన పాముతో సమానం
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తరంగాలు-కరీంనగర్
బీసీ జనగణన అనంతరం తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాలుగు గోడల మధ్య తాము ఏ నిర్ణయాలు తీసుకోవడం లేదని, తమది ప్రజా ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రజల మధ్యలో వారి అభిప్రాయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలిస్తుందని క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వం కేంద్రంతో భేషజాలకు పోవడంతో తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లిందన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నట్లే, తెలంగాణకు సైతం న్యాయంగా రావాల్సిన నిధులను సక్రమంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని -మిగతా 2 లో



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

-భూముల గుర్తింపు, మౌలిక సదుపాయాల కోసం కార్యాచరణ
-అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

తరంగాలు-హైదరాబాద్,
రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక -మిగతా 2 లో

# జల దిగ్బంధంలో 14 గ్రామాలు

(మొదటి తరువాయి)

పెట్టింది. నేడు 14 గ్రామాల ప్రజల జలదిగ్బంధానికి కారణమైంది. పూర్తిస్థాయిలో ఆధునికీకరణకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. తెలంగాణ, ఏపీలు 15:85 నిష్పత్తిలో నిధులు కేటాయించాలని గోదావరి బోర్డు సమావేశాల్లో పలుమార్లు చర్చకు వచ్చింది. 2021 ఫిబ్రవరిలో రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అయినా ముందడుగు పడలేదు. సంబంధిత దస్త్రాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆమోదించినా, ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి వైకాపా సర్కారు పెడచెవిన పెట్టింది. గతేడాది తెలంగాణ ప్రభుత్వం రూ.2కోట్లతో కొత్త క్రస్ట్‌గేట్లను అమర్చింది. వాటికి ఏటా గ్రీజు పెట్టకపోవటం, గేట్లు సరిగ్గా ఉన్నాయా లేదో ముందస్తుగా పరిశీలించకపోవడంతో ఈ దుస్థితి దాపురించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి ఒకటిన జరిగిన బోర్డు సమావేశంలోనూ రెండు రాష్ట్రాలు ఉమ్మడి సమావేశం నిర్వహించి పెద్దవాగు ప్రాజెక్టు నిర్వహణపై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించాయి. అంతలోనే వరదలకు ఆనకట్టకు గండిపడింది. తెలంగాణ, ఏపీల నుంచి గోదావరి బోర్డు పరిధిలోకి వచ్చిన ఉమ్మడి ప్రాజెక్టుల్లో ఇదొకటి. పశ్చిమగోదావరి జిల్లాలో పుట్టే పెద్దవాగు... భద్రాద్రి జిల్లాలోకి ప్రవేశించి... తిరిగి ఏపీలోకి వెళుతుంది. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లిలో ఈ వాగుపై 1977-78లో నాటి సీఎం జలగం వెంగళరావు హయాంలో రూ.1.50 కోట్లతో మూడు క్రస్టు గేట్లు, రెండు తూములతో ప్రాజెక్టును నిర్మించారు. నీటి నిల్వ సామర్థ్యం 0.50 టీఎంసీలు. తెలంగాణలోని భద్రాద్రి జిల్లా పరిధిలో 2,700 ఎకరాల ఆయకట్టుకు, ఏపీలోని వేలేరుపాడు మండలానికి కుడి కాలువ, కుక్కునూరు మండలానికి ఎడమ కాలువ కింద నీళ్లు పారుతాయి. రెండు కాలువల కింద 13,300 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రాజెక్టు మూడు గేట్లలో ఒకటి పని చేయకపోవడంతో 1989లో కట్టకు భారీగండి పడింది. అప్పట్లో ఏపీలోని కమ్మరిగూడెం కొట్టుకుపోయింది. అల్లూరినగర్, ఒంటిబండ, వసంతవాడ గ్రామాలు దెబ్బతిన్నాయి. అప్పట్లో గండిపడిన చోటే క్రస్ట్ గేట్ల భాగం పక్కనే రమణక్కపేట వైపు మరోసారి గురువారం గండిపడింది. 1998లో అప్పటి మంత్రి తుమ్మల
నాగేశ్వరరావు కృషితో రూ.15 కోట్లతో మరమ్మతు చేశారు.

# ఉజ్జయిని మహంకాళి బోనాలకు భారీగా ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

కోసం షీ టీంలు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తుల దర్శనానికి ఆరు క్యూ లైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని లైన్లలో ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో రెండు ప్రత్యేక లైన్స్ బోనాలతో వచ్చే వారికి ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన సామాన్య భక్తుల దర్శనం కోసం క్యూ లైన్ ఏర్పాటు చేశాము. మరో రెండు లైన్లు దేవాలయం పాసులు జారీ చేసిన వారికి ఏర్పాటు చేశాం. అమ్మవారికి బోనం సమర్పించేందుకు వచ్చే వారికి ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశాము. బోనం ఎత్తుకొని వచ్చే వారితో పాటు ఐదుగురికి అనుమతి ఉంటుంది. ప్రసాదం కౌంటర్లు కూడా ఈసారి ఎక్కువ గా ఏర్పాటు చేశాము. ఎగ్జిట్ పాయింట్ దగ్గర ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశాము. బోనాలకు వచ్చే వారు పోలీసులకు సహకరించాలి. గతేడాదితో పోల్చుకుంటే.. ఈసారి ఎక్కువ మంది వస్తారని అంచనా వేస్తున్నాము. అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు డీసీపీ. భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.10 నుంచి 15 లక్షలు మంది వస్తారని అంచనా. శివ శక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాము. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి. వాళ్లు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం 1:30నుండి 4 గంటల మధ్య వారు రావాలి. శివ శక్తులు, బోగినిలు బాటా నుంచి రావాలి.. జంక్షన్ నుంచి నేరుగా టెంపుల్ లోకి రావొచ్చు. ఒక్కో శివ శక్తులకు బోగినిలకుతో పాటు ఐదుగురికి అనుమతి ఉంటుంది. వారితో గుంపులు గుంపులుగా వస్తారు కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నామని అననారు. ఈసారి స్దానికుల అభిప్రాయాన్ని పలుమార్లు తీసుకున్న తర్వాతే ఏర్పాట్లు చేశాము. రెండు రోజుల పాటు మా బందోబస్తు ఉంటుంది. ఫలహారం బండ్ల కోసం ఈసారి రిజిస్ట్రేషన్ల పక్రియ పెట్టామని డీసీపీ రష్మి పెరుమాళ్ చెప్పారు.

# రైతును రాజు చేసిన ఘనత కేసీఆర్‌దే

(మొదటి తరువాయి)



భరోసా నింపారు. కొత్త ప్రాజెక్టులతో పాటు పెండింగ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించి రైతులకు కరెంట్ కష్టాల నుంచి విముక్తి చేశారు. వీటన్నింటితో పాటు మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి.. రైతులను రాజులుగా తయారు చేశారు కేసీఆర్. కానీ అదే కాంగ్రెస్ గవర్నమెంట్‌లో రైతులు అరిగోస పడుతున్నారు. లక్ష రూపాయాల వరకు రుణమాఫీ అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. చివరకు లక్ష వరకు రుణాలున్న చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రేవంత్ సర్కార్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. రేషన్ కార్డు లేదని చాలా మందికి రుణాలు మాఫీ చేయలేదని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ హయాంలో సాగుకు స్వర్ణయుగం.. లక్ష కోట్లకు పైగా సంక్షేమం జరిగిందని తెలిపారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతన్నకు నేరుగా లక్షల కోట్ల రూపాయాల ఆర్థిక సాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు.రైతుభంధు పథకం కింద 69 లక్షల మంది రైతులకు రూ. 72,972 కోట్లు అందించారు. 11 వేల మంది రైతు కుటుంబాలకు రైతుబీమా కింద రూ. 6,488 కోట్లు అందజేశారు. రెండు దఫాల్లో రూ. 29,144.61 కోట్ల రుణమాఫీ చేశారు. ఇతర రైతు సంక్షేమ పథకాల కింద రూ.11.401 కోట్లు ఖర్చు పెట్టారు. కేవలం ఈ పథకాల ద్వారానే రైతులకు అందిన ఆర్థిక సాయం రూ. 1,20,005 కోట్లు.. దేశ చరిత్రలో ఇది ఆల్ టైం రికార్డ్ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బీసీ జనగణన తరవాతే పంచాయతీ ఎన్నికలు

(మొదటి తరువాయి)



తాము కోరుతున్నామని పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నామ మాత్రంగా కూడా మిగిలే ప్రసక్తేలేదని, గులాబీ పార్టీ పేకమేడలా కూలిపోతుందని.. వారే కూల్చుకుం టున్నారని మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు అధికారం ఇచ్చే పరిపాలన మీద ఫోకస్ చేయాలని కానీ, ప్రతిపక్ష నేతలు, లాయర్లు, జడ్జీలు, సినీ సెలబ్రిటీలు, రియల్ ఎస్టేట్ సంబంధించిన వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకునేందకు ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలపై ఫోకస్ చేశారంటూ మండిపడ్డారు. వేలకోట్లతో నిర్మించినా కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ అన్ని కుట్రల్ని ప్రజలకు అర్థమయ్యేలా చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము అని, ఇంకా చంపాలని తాము అనుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలను దిగమింగు కోలేక చెప్పాల్సి వస్తుందన్నారు. ధరణి పేరుతో రైతులు, పేదల భూములు ఇష్టారాజ్యంగా దోచుకున్నారు. ధరణి చట్టాన్ని సవరించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ మంచి చేస్తే మంచి అని చెబుతాం, కానీ వారి చెడును కూడా ప్రజలకు చూపించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. వేల కోట్ల ప్రజల సొమ్ముని కేసీఆర్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. నాలుగు గోడల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని, తమది ప్రజా ప్రభుత్వం కనుక, వారి అభిప్రాయాలకు అనుగుణంగా పాలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో బీసీ జనగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని బయటకి గొప్పలు చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు అప్పులు ఎందుకు చేసిందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సాయం అడిగితే నామోషీ అని మిషన్ భగీరథ లాంటి వాటికి గత ప్రభుత్వం నిధులు అడగలేదని చెప్పారు. తామెంతో చేశామని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లు గొప్పలు చెప్పిన మిషన్ భగీరథ పథకం నీళ్లు రాష్ట్రంలో ఇంకా 30 శాతం మందికి చేరలేదని పేర్కొన్నారు.

# తెలంగాణలో గ్రూప్-2, 3 పరీక్షల వాయిదా

(మొదటి తరువాయి)

స్పందించిందని తెలిపారు. గ్రూప్ -2 పరీక్షల అంశంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో అభ్యర్థులతో చర్చించారు. డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షల మధ్య వారం రోజుల మాత్రమే వ్యవధి ఉండటంతో వాయిదా వేయాలని అభ్యర్థులు కోరారు. ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గ్రూప్-2 అభ్యర్థులు తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో మొత్తం 783 గ్రూప్- 2 పోస్టుల భర్తీకి ఆగస్టు 7, 8 తేదీల్లో పరీక్షలు నిర్వహించాలని మార్చి నెలలో కమిషన్ (÷ఉఖాఅ) నిర్ణయించిన విషయం తెలిసిందే. గ్రూప్ -2 ఉద్యోగాలకు 5.51లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

(మొదటి తరువాయి)

సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన పది పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు పక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవలసిన చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి దార్శనికత మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు,
తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది మొదలైనవి ఉండాలని, ఈ భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన 10 పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు పక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# హైడ్రా ఛైర్మన్‌గా సిఎం రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)



ఉండనున్నారు. ఈ మేరకు పరభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ వరకు ఆస్తుల పరిరక్షణ, విపత్తు సంరక్షణపై పనిచేయనుంది హైడ్రా. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా)ను బలమైన వ్యవస్థగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇంతకుముందు ఉన్న ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ విభాగం పేరును హైడ్రాగా మార్చి కీలక బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలను కాపాడుతూ అక్రమ నిర్మాణాలకు చెక్?పెట్టేందుకు హైడ్రా పనిచేస్తుంది. ఈ వింగ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ యాక్ట్ పరిధిలోనే పని చేస్తుందని తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు, విజిలెన్స్, ట్రాఫిక్, విద్యుత్, పోలీస్ విభాగాలను సమన్వయం చేసుకుంటూ హైడ్రా పని చేయాలని.. అందుకు తగ్గట్టు దాని వ్యవస్థాగత నిర్మాణం, విధివిధానాలు ఉండాలని సూచించారు.

# నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మరో 5 కొత్త స్వచ్ఛంధ కార్యక్రమాలు





### - ఎమ్మెల్యే-బి ఎల్ ఆర్

**తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ మాట్లాడుతూ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యావరణ పరిరక్షణ కోసం, కాలుష్య నియంత్రణ చేయాలని .. యాదద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రారంభం అయ్యాక రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు అధికంగా పెరిగే అవకాశం ఉన్నందున.. భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గంలో వేసవికాలం లో ఉష్ణోగ్రతలు తగ్గించాలి అదే విధంగా పర్యావరణం కాపాడుకోవాలి అని.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వేల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.. నాటిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యత కూడా మిల్లర్స్ వారే చూసుకోవడం జరుగుతుంది .. అలాగే నాటిన ప్రతీ మొక్క నీ జియో టాగింగ్ ద్వారా మొక్కలను మున్సిపాలిటీ పర్యవేక్షించడం జరుగుతుంది .... అదేవిధంగా ఆగస్టు 1 తేదీ నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని నియంత్రించడం జరుగుతుంది . ప్లాస్టిక్ కవర్లు అమ్మే వ్యాపారులకు ఆగస్టు 1వ తారిఖ్ వరకు గడువు ఇవ్వడం జరుగుతుంది ... ఆగస్టు 1 వ తేది నుంచి ఆగస్టు 15వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలను ముసివేయించడం జరుగుతుంది . ఆగస్టు 15 తరువాత మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.. అదేవిధంగా రాబోయే ఆగస్టు15 , 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ నందు దాదాపు 10 వేల మంది విద్యార్థులతో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది.. అదే రోజు నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా చేయబోయే పలు కార్యక్రమాల గురించి తెలియజేయడం జరుగుతుంది . అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో టైలేట్స్నిర్మాణం కోసం ఎవరైనా దాతలు ఉంటే స్వచ్ఛంద్దంగా ముందుకు రావాలి అని కోరడం జరిగింది.. అదే విధంగా మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి దాతలు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని పిలుపును ఇచ్చారు. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు అందరూ ప్రతిఒక్కరు ఒక్క మొక్కని నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవడం ద్వారా నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తులో మిర్యాలగూడలో పర్యావరణ సమస్య, వేసవిలో అధిక ఉష్ణోగ్రత ప్రభావము లేకుండా ఉంటుంది అని అన్నారు.. మనం బాధ్యతగా చేసే ఈ కార్యక్రమాల ద్వారా మన ఐకమత్యం ద్వారా తెలంగాణ లోని 119 నియోజకవర్గాలు మన మిర్యాలగూడ వైపు చూసేలా మనం అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు... ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు మా అసోసియేషన్ తరుపున ప్రతిఒక్క మిల్లర్ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షిస్తామని . అదేవిధంగా నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో మా మిల్లర్స్ సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని అన్నారు... సానుకూలంగా స్పందించిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారికి ప్రతిఒక్క రైస్ మిల్లర్ కి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి- బి ఎల్ ఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల విద్యార్థులకు బిల్డింగ్స్ సౌకర్యం కల్పించాలి


### -ఎస్ఎఫ్ఐ



**తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం :-**

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం వెంకటాపురం మండల కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయంలో కొప్పుల రవికుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి,ఎల్ రవి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జూనియర్ కళాశాల బిల్డింగ్ లేక ఇప్పటివరకు విద్యార్థులు చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారు వెంటనే బిల్డింగ్ సౌకర్యం కల్పించాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువు కొనసాగించాలని అన్నారు అదేవిధంగా వెంకటాపురం మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలు గడిచి నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు రాలేదన్నారు ఇంగ్లీష్, తెలుగు,తరగతి గదిలో పూర్తిస్థాయిలో ఫ్యాన్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు దానితోపాటు బాయ్స్ కు బాత్రూం లేక ఇబ్బంది పడుతున్నారు అన్నారు తరగతి గదులు ఇరుకు ఇరుకు ఉండటం వలన నూతనంగా కట్టిన బిల్లింగ్ ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా అధికారులు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందోలన పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు, కొప్పుల రవికుమార్ మండల కార్యదర్శి సోడి అశోక్, ఉపాధ్యక్షులు,సాయి,చందు, సహాయ కార్యదర్శి మల్లికార్జున్,లక్ష్మణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు

## కేతిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కుమార్తె ప్రజ్ఞా రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ టౌన్ నందిపాడు బైపాస్ రోడ్డు జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్సీ ఎం.సీ. కోటిరెడ్డి, పిఏ కేతిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, కేతిరెడ్డి ప్రజ్ఞరెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా బంధుమిత్రుల నడుమ జరిగినది. ఈ కార్ర్యమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించినారు,వారి వెంట కౌన్సిలర్లు, సురకారపు ఉదయ్ భాస్కర్,మలగం రమేష్, కర్నె గోవింద్ రెడ్డి, యం.డి ఖాదర్ ,అమృతం సత్యం, ఉబ్బపల్లి మధు, మరియు సైదిరెడ్డి,అల్లాని రమేష్,రేపాల రమేష్,కోల వెంకన్న, కూనల గోపాలకృష్ణ, మన్నెం లింగారెడ్డి,మెరుగు సంజయ్, వేముల దుర్గారావు,కోల నాగరాజు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# చేపల వేటకు వెళ్ళి తప్పిపోయిన వ్యక్తి కోసం గాలింపు



**తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం**

మండల పరిధిలోని ఆలుబాక పంచాయతీ కి చెందిన ఒక వ్యక్తి గురువారం సాయంత్రం చేపల వేట కొరకు వెళ్లి తప్పిపోవడం జరిగింది ఆ వ్యక్తి వివరాలు బానారి రాజు వయసు 40 సంవత్సరాలు తానిపర్తి గ్రామం, ఆలుబాక పంచాయతీ వెంకటాపురం మండలం ఆచూకీ కోసం మూడు ఇంజన్ పడవల సహాయంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సంఘటనపై అతని కుమారుడు బానారి సాయిరాం వయసు 24 సంవత్సరాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్కూల్ బస్సుకి తప్పిన పేను ప్రమాదం





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని సెయింట్ ఆన్స్ స్కూల్ బస్సు శుక్రవారం రోజు వలిగొండ మండలం దుప్పల్లి గ్రామ శివారులో స్కూల్ బస్సు స్టీరింగ్ రాడ్ విరిగి బస్సు రోడ్డు పక్కకు దూసుకువెళ్ళింది. బస్సులో ఉన్న విద్యార్థులకు ప్రమాదం తప్పిందని ఆ ప్రాంతంలోని వారు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పైన సమీక్ష




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో శుక్రవారం రోజు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శ్యామ్యూల్ ,కలెక్టర్ హనుమంతు కె జండగే ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గొడ్డలితో దాడి చేసి గాయపరచిన వ్యక్తిపై కేసు నమోదు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వస్తాకొండూరు గ్రామంలో శుక్రవారం ఉదయం ఇరువర్గాలు దాడి చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై జి సైదులు తెలిపిన వివరాల ప్రకారం వస్తాకొండూర్ గ్రామానికి చెందిన సూరారపు ఎల్లమ్మ చెట్టిపల్లి చంద్రయ్య పీర్ల పండుగ నాడు ఎల్లమ్మకు చెందిన డప్పు చంద్రయ్య తీసుకపోయి పగుల కొట్టడంతో ఇద్దరు గొడవ పడుతూ ఉండగా ఎల్లమ్మ మరిది కొడుకు అయిన సూరారపు సురేష్ అలియాస్ సుధాకర్ మధ్యలో వచ్చి ఆడమనిషితో గొడవ ఎందుకు అని సర్దీ చెప్పబోగా ఆవేశానికి లోనైనా చెట్టిపల్లి చంద్రయ్య ఇంట్లోకి వెళ్లి తన మేకలకు మంద కొట్టే గొడ్డలితో సుధాకర్ పై దాడి చేశారు. అక్కడే నిలుచున్న ఒక మహిళ చేతిలోని కర్ర తీసుకొని చంద్రయ్యపై దాడి చేశారు. ఇరు వర్గాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని ఇద్దరిని ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు ఎస్సై జి సైదులు తెలిపారు.

# ప్రజాపాలనలో రైతన్నకు మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామంలో శుక్రవారం రోజు ప్రజాపాలనలో రైతన్నకు మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం. రైతులకు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులకు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మా తూర్పుగూడెం రైతన్నల తరపున పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని మురళి, మాజీ సర్పంచ్ వంగాల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు గాజరాజుల బుచ్చి రాములు, సీనియర్ నాయకులు గుండ్ల సంజీవరెడ్డి, బండి రాములు, వంగాల బాలయ్య, గాజరాజుల ఉపేందర్, తండా నర్సింలు, గాజుల ముత్తయ్య, అందె నరేష్, చిన్న బత్తిని అంతయ్య, మాదాని ప్రసాద్, అందే ఐలమ్మ, గడిపే విమలమ్మ , యూత్ నాయకులు గాజరాజుల విక్రమ్, నోముల శివ ,గాజరాజుల చందు, అందె నరసింహారావు, ఆలేరు మండల్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేరు మండల సోషల్ మీడియా కన్వీనర్ అందె అఖిల్, తదితరులు పాల్గొన్నారు,

## ఇటీవల అనారోగ్యానికీ గురైన కామిటికారి సత్తయ్య కుటుంబానికి 25 కిలోల బియ్యం అందించిన కాసుల భాస్కర్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ 7 వార్డులో బియ్యం అందించిన కాసుల భాస్కర్. కామిటికారి సత్తయ్య ఇటీవల పక్షవాతం వచ్చి అనారోగ్యంతో బాధపడుతున్న ఈ విషయం తెలుసుకున్న కాసుల భాస్కర్ సత్తయ్యకు 25. కేజీల బియ్యం అందించడం జరిగింది. కాలనీవాసులకి అర్ధరాత్రి అయినా ఫోన్ చేయగానే ఎలాంటి సమస్యలు ఉన్నను ముందుండి చేస్తున్న భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 7 వార్డ్ కాలనీవాసులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఏజస్ పార్టీ సీనియర్ నాయకులు పూర్తి సహకారం ఉంది. అందుకే 7వార్డును అభివృద్ధిలో ముందుకు తీసుకుని పోతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చ శాఖ టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, సుశీల పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడి డబ్బులు పోగొట్టు కోవద్దు

**-ఆత్మకూరు(ఎం)ఎస్సై ఎస్ కృష్ణయ్య**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమ నేపథ్యంలో ఇదే అదనుగా కొందరు సైబర్ నేరస్థులు వివిధ బ్యాంకుల పేరుతో వాట్సాప్ ప్రొఫైల్ ఫోటోలో బ్యాంకు గుర్తు (లోగో), పేరు మరియు బ్యాంకు అధికారుల ఫోటోతో తప్పుడు/నకిలీ వాట్సప్ అకౌంట్ ని సృష్టించి అట్టి వాట్సాప్ లో బ్లూ కలర్ లో కొన్ని మోసపూరితమైన లింకులు మరియు ఎపికె ఫైల్స్ పంపిస్తున్నారు. ఇలాంటి వాటిని ఎవరైనా టచ్ చేసిన లేక డౌన్లోడ్ చేసుకున్న వారి వాట్సాప్ నేరస్తుల కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మనం పంపినట్లే తప్పుడు మెసేజ్ వెళుతున్నది. తద్వారా మీకు తెలిసిన వాళ్ల నుండి మీ పేరుతో డబ్బులు పంపించమని వాట్సప్ ద్వారా కోరుతున్నారు. మీరు అలా గుర్తు తెలియని బ్లూ కలర్ లింకులను గాని లేదా ఏపీకే ఫైలను కానీ డౌన్లోడ్ చేసుకుంటే, సైబర్ నేరస్థులు మీ గూగుల్ పేబీ ఫోన్ పే మరియు యూపీఐ ద్వారా మీకు తెలియకుండానే



డబ్బులు దోచేసే ప్రమాదం ఉంది. ప్రజలలో బలంగా ఏ ఏ విషయం అయితే చర్చలో ఉంటుందో దాన్ని ఆధారంగా చేసుకుని మోసపూరిత ఉద్దేశంతో తప్పుడు లింకులు ఏపీకే ఫైల్స్ ని మీకు బ్యాంకులు లేదా అధికారుల పేరుతో వాట్సప్ ప్రొఫైల్ ఫోటోలు పెట్టుకుని మోసపూరిత మెసేజ్లు పంపుతారు. కాబట్టి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఎవరు కూడా తొందరపడి క్లిక్ చేయడం గానీ డౌన్లోడ్ చేయడం గానీ చేయకూడదని పోలీసుల విజ్ఞప్తి. అటువంటి మెసేజ్లు వచ్చినప్పుడు మీ ఇంట్లో ఎవరైనా చదువుకున్న వారికి చూపించగలరు లేదా వెంటనే వాటిని డిలీట్ చేయగలరు. లేనియెడల మీరు సైబర్ నేరాల బారిన పడి మీ కష్టార్జితమైన డబ్బులు పోగొట్టుకునే ప్రమాదం ఉంది. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా ఎపీకే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. ఒకవేళ ఏదైనా కారణం వల్ల మీ వాట్సాప్ అకౌంట్ పనిచేయకుంటే వెంటనే వాట్సాప్ అప్లికేషన్ ని డిలీట్ చేసి మళ్ళీ కొత్తగా డౌన్లోడ్ చేసుకొని ఆక్టివేట్ చేసుకోవాలి. అటు విషయము వాట్సాప్ లో గల రిపోర్ట్ ఆప్షన్ సహాయంతో వెంటనే వాట్సాప్ కంపెనీకి రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా, ఆన్లైన్ మోసానికి లేదా సైబర్ నేరానికి గురి అయితే ఎప్పుడైనా వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. గొ.ఇన్ (www.cybercrime.gov.in)లో రిపోర్ట్ చెయ్యండి. మీరు నేరం జరిగిన తరువాత ఎంత త్వరగా పై నెంబర్ కి కాల్ చేసి రిపోర్టు చేస్తే అంత త్వరగా మీ యొక్క డబ్బును సైబర్ చేతిలో పడకుండా కాపాడే అవకాశం ఉంటుంది అని ఆత్మకూరు(ఎం)సబ్ఇన్స్పెక్టర్ ఎస్ కృష్ణయ్య పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# ఏ బి సి డి వర్గీకరణ నె ఎమ్మార్పీఎస్ లక్ష్యం

**-మేడి పాపయ్య మాదిగ**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో లక్కీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సదస్సు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ముఖ్య అతిథులుగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో మాదిగ మరియు మాదిగ ఉపకులాల న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరనే అని అన్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. గత 10 సంవత్సరాల క్రితం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వస్తే వంద రోజులలో ఏబిసిడి వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని మాట ఇచ్చి మాదిగలను మోసం చేస్తూ ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి వర్గీకరణ అంశాన్ని మాట్లాడకుండా మోసం చేస్తుందని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వర్గీకరణ లేకపోవడం




వలన మాదిగలు విద్యా ఉద్యోగ అవకాశాలకు దూరంగా ఉన్నందున జాతి వెనుకంజలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నిర్మాణానికై ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని మాదిగలకు పిలుపునిచ్చారు. వర్గీకరణ సాధనకై వచ్చేనెల 9న హాలో మాదిగ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని మాదిగలకు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనతో మాదిగల సత్త చాటు తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సంద్రపల్లి వెంకటయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్, మేధావుల ఫోరం డాక్టర్ రాజమౌళి, డాక్టర్ మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గెలువయ్య, ఏ దాసి మోహన్, మంచాల యాదగిరి, బోట్ల శంకర్, క్యాసగల్ల రమేష్, బూసి మహేష్, బొట్ల శీను, భైరపాక నాగరాజు, సంఫీ స్వామి, రంగాపురం స్వామి, వడ్లకొండ శ్రీకాంత్, గుర్ర మహేందర్ కుమార్ ,రాష్ట్ర నాయకులు, మహిళా విభాగం అధ్యక్షులు కార్యదర్శి, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు మండల నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా పడాల శ్రీనివాస్ దంపతులను సన్మానించిన శ్రీ పాండురంగ నిర్వాహకులు గోపి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

తొలి ఏకాధశి సందర్భంగా భవానంధపురం శ్రీ పాండురంగా ఆశ్రమం నిర్వాహకులు మరియు పంతులు గోపి భారతీయ జనతా పార్టీ ఆలేరు అసెంబ్లీ ఇంచార్జ్ పడాల శ్రీనివాస్ - విజయ దంపతులతో పాటు వారి కుమారుడు కృష్ణ కౌషిక్ లకు చిరు సత్కారం చేసి జ్ఞాపికను అందజేశారు . ప్రతీ సంవత్సరం జరిగే ఉత్సవాలు విజయ వంతము చేసే0దుకు సహకరించిన వారందరికీ ఆశ్రమ నిర్వాహకులు సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.

# మోటాకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెసు పార్టీ సంబరాలు

**-వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో రుణమాఫీ సంబరాలు**





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండల కేంద్రంలో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అన్నదాతలకు ఇచ్చిన ఏక కాలంలో 2లక్షల పంట రుణమాఫీని అమలులో భాగంగా తొలి విడతలో లక్ష రూపాయల మాఫీని చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల గొంతుక అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి మోటాకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం ఘనంగా చేసినారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి రైతుల రాజ్యం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు .

## రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ అంటూ కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసింది

**-బిజెపి**



**తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ రైతులకు రైతు భరోసా సొమ్ము ఇవ్వకుండా రుణమాఫీ చేస్తున్నాము అని చెప్పి రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులతో కలసి పాలాభిషేకం పేరుతో సంబరాలు చేస్తూ 11 లక్షల మంది రైతులను మోసంతో అసలు నిజాలను పక్క ద్రోవ పెట్టడం విడ్డురంగా ఉంది ఒక లక్ష రుణాలకు అసలు మరియు వడ్డీ కలిపి వేయాలసిందది పోయి కేవలం ఋణ మాఫీ చేస్తున్నాము అని చెప్పడం శోచనియంగా ఉందన్నారు రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు ఎక్కువ కాలం నిలబడవన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షకార్యదర్శిలు తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, చిలుకూరి శ్యామ్, బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మొదాల అశోక్, మేడి నవీన్ లు పాల్గొన్నారు

## విద్యార్థులకు అల్పాహార కార్యక్రమం వెంటనే పునరుద్ధరించాలి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామరం మండలం మర్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు బిఆర్ఎస్ యువజన నాయకులు నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ముఖ్యమంత్రి అల్పారా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది. 2023 విద్యా సంవత్సరంలో పైలట్ ప్రాజెక్టుగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలవరం మండలం మర్యాల గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని 2024 విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు అందించడం లేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద విద్యార్థుల నోటికాడి ముద్దను లాక్కోవడం విడ్డూరం,గిరిజన తండాల నుండి మరియు పక్క గ్రామాల నుండి ఎంతమంది విద్యార్థులు రెండు మూడు కిలోమీటర్లకు పైగా నడుచుకుంటూ వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెట్టిన పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని టిఆర్ఎస్ యువజన నాయకులు మరియు టిఆర్ఎస్ నాయకులు విద్యాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమాన్ని తెలియజేయడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులు అన్నారం గణేష్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ మన్నె శ్రీధర్, కూకుట్ల శ్రీశైలం మాజీ వైస్ ఎంపీపీ, సోషల్ మీడియా కన్వీనర్ కోండ్ర సాయికుమార్ , మచ్చ శ్రీనివాస్, బాల్ సింగ్ నాయక్, టీఆర్ఎస్వీ అధ్యక్షులు, మండల నాయకులు ప్యారారం రాములు, చట్ట మల్లేశం , సంఫీ పరశురాములు, గ్రామ యువజన విభాగం అధ్యక్షులు పాములపర్తి రాంబ్రహ్మ , పులిమామిడి శ్రీనివాస్ చారి, సందగళ్ళ నవీన్, దొడ్డి భాస్కర్, ప్యారారం అనిల్, తోముకుంట సాయికుమార్, కొండ్ర బాను, జిమ్మిలాల్ నాయక్, బాల్ సింగ్ నాయక్ ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలి

**-భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**



ంతరంగాలు ,ఆలేరు ఆర్సీ : కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం నాడు ఆయన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగే సమన్వయంతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22 నుండి పార్లమెంట్ మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలు మొదలవుతున్నందున పార్లమెంట్ సభ్యుడినైన నా నుండి ప్రజలు ఎన్నో ఆశిస్తారని, వారి అంచనాలకు అనుగుణంగా ప్రశ్నోత్తరాల సమయంలో జిల్లా ప్రజల సమస్యలపై వివరించడానికి ఇలాంటి సమీక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇన్ పుట్ అందించి అందుకు అనుగుణంగా అభివృద్ధి నిధులు పొందాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 31 వేల కోట్లతో ఆగష్టు చివరిలోపు 2 లక్షల రైతు రుణ మాఫీ చేసి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నారని అన్నారు. రైల్వే శాఖ గురించి మాట్లాడుతూ జనగాం యాదాద్రి స్టేషన్ పనుల నిధులు శాంక్షన్ అయ్యాయని, జనగాం స్టేషన్ 50 శాతం, యాదాద్రి స్టేషన్ 20 శాతం పనులు కావడం జరిగిందని, డిసెంబరు చివరి లోగా అన్ని పనులు పూర్తి అయ్యేలా రైల్వే అధికారులు పూనుకోవాలని తెలిపారు. ప్రతి రోజూ ఇతర ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగుల కోసం భువనగిరి, ఆలేరు, జనగాం స్టేషన్లలో రైళ్లు ఆగేలా, పుష్ పుల్ రైల్ భువనగిరిలో ఆగేలా, అలాగే ఇంటర్ స్టేట్ రైల్ సర్వీసులు ఆగేలా కృషి చేస్తానని తెలిపారు. ఆలేరు పెద్దవాగు అండర్ పాస్ రోడ్ విస్తరణ అవసరమున్నందున రైల్వే శాఖ దృష్టికి తెస్తామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీస్ పై మాట్లాడుతూ చిట్యాల- భువనగిరి రోడ్డు విస్తరణ కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చి అనుమతులు సాధిస్తామని తెలిపారు. భువనగిరి ఎయిమ్స్ ఆసుపత్రి పై మాట్లాడుతూ ప్రతి రోజూ 2500 మందికి పైగా ఔట్ పేషెంట్లకు సేవలందిస్తున్నందున వారికి సరైన క్వాలిటీ సేవలు అందించాలని, ఎయిమ్స్ ఉన్న తరువాత ఎవ్వరూ కూడా హైదరాబాదు వెళ్లని విధంగా సేవలు మెరుగుపరచుకోవాలని సూచించారు. ఎయిమ్స్ వద్ద బస్సులు ఆగే విధంగా బస్సు స్టాప్స్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. డయాలసిస్, ట్రామకేర్ సేవలు పెంచుకోవాలని యాక్సిడెంట్, ఎవర్జెన్సీ సేవలను జాగ్రత్తగా నిర్వహించాలని, పేషెంట్ల నుండి సంతృప్తికరమైన ఫీడ్ బ్యాక్ అందేలా కృషి చేయాలని సూచించారు. భువనగిరి కోట క్రింద నుండి కోట పైవరకు మొదటి ప్యాకేజీ కింద శాంక్షన్ అయిన 56 కోట్లతో టెండర్ పనులు ప్రారంభించాలని తెలిపారు. నిరుద్యోగులకు సరైన ఉపాధి అవకాశాలు కలిగేలా స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ నైపుణ్య శిక్షణను పెంచాలని, ఏ రంగంలో శిక్షణకు ఆసక్తి కనబరుస్తారో గమనించాలని, డిమాండ్ ఉన్న కోర్సుల పట్ల శిక్షణ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో నడుస్తున్న పరిశ్రమల పట్ల ప్రజలకు తెలిసేలా, వారికి ఉపాధి కల్పించేలా క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించాలని, ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం 18 ట్రేడులలో ఉపాధి కల్పిస్తున్నందున గ్రామం, మున్సిపాలిటీ వారిగా ప్రచారం కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసేలా చూడాలని తెలిపారు. త్రాగునీరు సంబంధించి జల్ మిషన్ పథకంలో భాగంగా ప్రతి గ్రామం, అవాసంలో త్రాగునీరు అందించాలని, కొత్తగా ఏర్పాటైన ఆవాసాలకు కూడా త్రాగునీరు అందించాలని, ఎక్కువ మొత్తంలో నీరు అందేలా చూడాలని తెలిపారు. సమగ్ర శిశు పథకం క్రింద నడుస్తున్న అంగన్వాడీలకు స్వంత భవనాలు లేని వివరాలను అందించాలని, భవనాల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణాభివృద్ధి సంస్థ గురించి మాట్లాడుతూ ఉపాధి పనులలో అరులైన వారికి పని కల్పించాలని, అలాగే గ్రామాలలో చెరువుల పూడికతీత, ఫారం పాండ్స్, కాలువలలో పూడికతీత, చేపల చెరువులు, పండ్ల తోటల పెంపకం, వ్యక్తిగత భూములలో భూమి అభివృద్ధి పనులు, కందకాల పనులు చేపట్టాలని, గ్రామాల అవసరాల పనులు పూర్తి చేయాలని సూచించారు. పర్యావరణానికి హాని కలిగించే పరిశ్రమల పట్ల నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, ఎన్.జి.టి. గైడ్ లైన్స్ పాటించేలా క్షేత్రస్థాయిలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, మున్సిపల్ చైర్మన్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

**-కరపత్రం విడుదల చేసిన పల్లగొర్ల మోదీరాందేవ్.**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

ఆగస్టు 5,6న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరిలోని కాలేజీలు హాస్టల్స్ విజిట్ చేసి అనంతరం ఉమెన్స్ కాలేజ్ వద్ద విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు. బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి లక్షలాదిమందిగా తరలిరావాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బడ్జెట్లో బీసీలకు 5 లక్షల కోట్లు కేటాయించాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నాయి,ఈ ప్రభుత్వాలు దేశ గవర్నమెంట్ ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు,రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు. బీసీల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తాం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు బీసీ బిల్లుకు మద్దతు తెలపకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు వట్టెం మధు,చిన్నం సాగర్,పబ్బాల ఎలీషా, మనీషా రెడ్డి,శాలిని నాయక్,మాధురి, సంగీత,మౌనిక గౌడ్, వసుందరి,ప్రత్యూష,మానస,సునీత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య కళాశాలలో ఆన్లైన్ లిస్ట్ ప్రకటించిన జిల్లా ఉపాధికల్పన అధికారిణి వేల్పుల విజేత



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య కళాశాలలో నోటిఫికేషన్ ఇవ్వబడిన 155 పోస్టులకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల లిస్ట్ ను ప్రాథమికం గా ఆన్లైన్ చేసి జిల్లా అధికారిక వెబ్సైట్ http://kothagudem.telangana.gov.in లో పొందుపరిచినట్లుగా జిల్లా ఉపాధి కల్పన అధికారిని వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియచేశారు. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అట్టి లిస్టును చూసుకొని వారి అర్హత మరియు మార్కుల విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే (15) రోజుల్లోగా అనగా 05.08.2024 లోగా వారి యొక్క అభ్యంతరాలను జిల్లా ఉపాధి కల్పనా అధికారి వారి కార్యాలయంలో లిఖితపూర్వకంగా తగిన ఆధారాలతో అభ్యంతరాలు తెలుపగలరని తెలియజేసినారు. మరియు సంబంధిత రంగం లోని క్వాలిఫికేషన్ , అనుభవం తదితర పత్రాలను ఒకసారి సరిచూసుకుని (15) రోజుల లోగా అన్ని అభ్యంతరాలను నివృత్తి చేసి , సర్టిఫికెట్లు వెరిఫై చేసిన పిదప ఫైనల్ మెరిట్ లిస్టును తయారు చేస్తామని జిల్లా ఉపాధి కల్పనా అధికారిని వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై నూతన బ్రిడ్జిని నిర్మించాలి

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోపాముకాటు,కుక్కకాటులకు వైద్య సదుపాయాన్ని కల్పించాలి.**
**-సిపిఎం పోరుబాటలో డిమాండ్.**




తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లిగ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వకు అనుసంధానంగా ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై వెంటనే నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని,గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముకాటు, కుక్కకాటుకు వైద్య సేవలనుఅందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించగా వర్కట్ పల్లి నుండి పొద్దుటూరు కు వెళ్లే లింకు రోడ్డులో ప్రమాదకరంగా మారిన బ్రిడ్జిపై నూతన బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు మార్గం ద్వారా నిత్యం పొద్దుటూరు,వర్కట్ పల్లి గ్రామాల ప్రజలతోపాటు వందలాది మంది రైతాంగం తమ పంట పొలాలకువెళుతుంటారని ధర్మారెడ్డిపల్లి కాలువకు చెందిన బ్రిడ్జి ప్రమాదకరంగా మారిందని ఒకవైపు గోడ మొత్తం కూలిపోయి ఉంది దీని మీదుగా ప్రయాణం చేసేవారు ఎప్పుడు కాలువలో పడిపోతారో తెలియని పరిస్థితి వస్తుందని అనేకమంది రైతులు తమ ధాన్యాన్ని ఈ బ్రిడ్జి ద్వారా తీసుకుపోవడానికి రాకపోకలు సాగిస్తారని ఎలాంటి ప్రమాదంజరగక ముందుకే ముందస్తుగా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాము కాటుకు కుక్క కాటుకు వైద్యం అందక చౌటుప్పల్ భువనగిరి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని అనేకమంది రైతులు పంట పొలాల్లో పాముకాటుకు ఈ మధ్యన గురై తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని వెంటనే వైద్యాన్ని అందుబాటులోకి తేవాలని అదే విధంగా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి,సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి,చేగురి నరసింహ,రొండి మల్లేశం,గోగు కిష్టయ్య,చేగురి రాములు, రైతులు మీసాల మల్లయ్య, ఏర్పుల అశోక్,మీసాల రవీందర్,రొండి ఐలయ్య,బంగారు నర్సింహ,పల్లెర్ల శ్రీకాంత్,మీసాల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## టీ జే యూ ఆధ్వర్యంలో జర్నలిస్టులకి ఉచిత కంటి వైద్య శిబిరం

**-టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీ జే యూ ) కార్యాలయంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో డాక్టర్ సుమంత్ కంటి హాస్పిటల్ సహకారంతో ఈ నెల 21న ఆదివారం రోజున నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఏదైనా కంటి సమస్యలు ఉన్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పరీక్షల అనంతరం డాక్టర్ సూచన మేరకు కంటి అద్దాలు , మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు . సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1 గంటల వరకు డాక్టర్ విజయ్ భార్గవ్ హాస్పటల్ పక్కన, మీనా నగర్ భువనగిరిలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు పొన్నగాని సతీష్ గౌడ్ , గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## వ్యక్తి ఆత్మహత్య



తరంగాలు న్యూస్ నర్సింహులపేట

నర్సింహులపేట మండలం పాండ్య తండాకు చెందిన గుగులోత్ సుదర్శన్ వయస్సు 34 సంవత్సరాలు కుటుంబ కలహాలతో జీవితం మీద విరక్తి చెంది మద్యానికి బానిస అయి ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కి చీరతో ఉరి పెట్టుకొని చనిపోయాడు. మృతుడి తల్లి కోమిటి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సతీష్ తెలిపారు మృతుడికి భార్యతోపాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# ఆగస్టు ఒకటి నుంచి వన మహోత్సవ కార్యక్రమం





## -ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ మాట్లాడుతూ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యావరణ పరిరక్షణ కోసం, కాలుష్య నియంత్రణ చేయాలని .. యాదద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రారంభం అయ్యాక రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు అధికంగా పెరిగే అవకాశం ఉన్నందున.. భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గంలో వేసవికాలం లో ఉష్ణోగ్రతలు తగ్గించాలి అదే విధంగా పర్యావరణం కాపాడుకోవాలి అని.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వేల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.. నాటిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యత కూడా మిల్లర్స్ వారే చూసుకోవడం జరుగుతుంది .. అలాగే నాటిన ప్రతీ మొక్క నీ జియో టాగింగ్ ద్వారా మొక్కలను మున్సిపాలిటీ పర్యవేక్షించడం జరుగుతుంది అదేవిధంగా ఆగస్టు 1 తేదీ నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని నియంత్రించడం జరుగుతుంది . ప్లాస్టిక్ కవర్లు అమ్మే వ్యాపారులకు ఆగస్టు 1వ తారిఖ్ వరకు గడువు ఇవ్వడం జరుగుతుంది ... ఆగస్టు 1 వ తేది నుంచి ఆగస్టు 15వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలను ముసివేయించడం జరుగుతుంది . ఆగస్టు 15 తరువాత మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.. అదేవిధంగా రాబోయే ఆగస్టు15 , 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ నందు దాదాపు 10 వేల మంది విద్యార్థులతో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది.. అదే రోజు నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా చేయబోయే పలు కార్యక్రమాల గురించి తెలియజేయడం జరుగుతుంది . అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో టైలెట్స్నిర్మాణం కోసం ఎవరైనా దాతలు ఉంటే స్వచ్ఛంద్దంగా ముందుకు రావాలి అని కోరడం జరిగింది.. అదే విధంగా మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి దాతలు, స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని పిలుపును ఇచ్చారు. అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు అందరూ ప్రతిఒక్కరు ఒక్క మొక్కని నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవడం ద్వారా నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తులో మిర్యాలగూడలో పర్యావరణ సమస్య, వేసవిలో అధిక ఉష్ణోగ్రత ప్రభావము లేకుండా ఉంటుంది అని అన్నారు.. మనం బాధ్యతగా చేసే ఈ కార్యక్రమాల ద్వారా మన ఐకమత్యం ద్వారా తెలంగాణ లోని 119 నియోజకవర్గాలు మన మిర్యాలగూడ వైపు చూసేలా మనం అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు... ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు మా అసోసియేషన్ తరుపున ప్రతిఒక్క మిల్లర్ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షిస్తామని . అదేవిధంగా నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో మా మిల్లర్స్ సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని అన్నారు... సానుకూలంగా స్పందించిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారికి ప్రతిఒక్క రైస్ మిల్లర్ కి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి- బి ఎల్ ఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు...

# కిన్నెరసాని ప్రాజెక్టు పరిసరల లోతట్టు ప్రాంతాలను పరిశీలన

## -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కిన్నెరసాని రిజర్వాయర్ లోకి భారీగా వరద నీరు చేరుతుండడంతో అక్కడ ప్రస్తుత పరిస్థితిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పరిశీలించారు.అక్కడ ఉన్న అధికారులను ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో,అవుట్ ఫ్లో,స్టోరేజ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కిన్నెరసాని నది పరివాహక లోతట్టు ప్రాంతాలను సందర్శించారు.రాబోయే రెండు రోజులు కూడా భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు.పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.కిన్నెరసాని నది గేట్లు ఓపెన్ చేసే సమయాల్లో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి ఎప్పటికప్పుడు పరిస్థితిని గురించి సమాచారాన్ని సేకరించి అవసరమైతే అక్కడికి చేరుకొని ప్రజలకు అండగా ఉండాలని తెలియజేసారు.అనంతరం రాజాపురం,యానాంబైలు గ్రామాల మధ్యలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ ను సందర్శించారు.

# పైన ఉన్న మా చెరువులను నింపకుండా కింద ఉన్న మీ చెరువులను నింపడం సరికాదు

## -ఖమ్మం కాంగ్రెస్ లీడర్ల ద్వంద వైఖరిని మానాలి-ఏఐకేఎఫ్

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**

అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకే ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి , మిర్యలగూడ పందిర్ల పల్లి చెరువును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ యాదగిరిపల్లి , మిర్యాలగూడ పందిర్ల చెరువు విస్తీర్ణం 600 ఎకరాలు ఉంటుంది. నీళ్లు లేక చెరువు ఎండిపోయింది ఈ చెరువు కింద నీళ్ల ఆధారంతో యాదగిరిపల్లి, మిర్యాలగూడ, బాధలాపురం, రుద్రారం, లక్ష్మిపురం గ్రామ శివరుల పంటభూములన్నీ నీటి ఆధారంతో సాగు చేయబడుతున్నవి అని అన్నారు. అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉన్నట్లు ఈ చెరువుకి సాగర్ ఎడమ కాలువ నుండి ప్రత్యేకమయినా కాలువ లేక నీళ్లు చెరువులో నింపుకునే పరిస్థితి లేదన్నారు. హాలియ నుండి రావులపెంట వరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ పక్కన ఉన్న గ్రామాలలో ఎన్నో చెరువులు ఉన్నాయి ఈ చెరువులల్లో నీళ్లు లేక భూగర్భ జాలాలు అడుగంటిపోయిన జిల్లా ప్రజాప్రతినిధులు గాని, జిల్లా ఉన్నంతాధికారులు గాని ఎవరు పట్టించుకోవడంలేదన్నారు. నల్లగొండ జిల్లా, సూర్యాపేట జిల్లాలలో ఉన్న ఏ ఒక్క చెరువులు, కుంటలు నింపకుండా పెద్దదేవులపల్లి నుండి తూములను అన్నిటిని మూసివేసి రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులను కాపలా పెట్టి ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ కి నీళ్లు తరలించడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రములోని అన్ని జిల్లాల ప్రజలను ఒకేతీరిగా చూడాలని ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిదులను కోరినారు. పక్షపాతం లేకుండా సాగర్ నుండి సూర్యాపేట జిల్లా చివరి వరకు ఉన్న చెరువులు, కుంటలను నాగార్జునసాగర్ ఎడమకాల్వ నీళ్లతో నింపాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ప్రజల త్రాగునీరు కోసం ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చోరువచూపాలి అన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువకి పై భాగంలో ఉన్న చెరువులు కుంటలు నింపకుండా కింద భాగంలో ఉన్న పాలేరుకి నీళ్లు తరలించడం సరైన ఆలోచన కాదన్నారు. ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చిన పక్షపాత ధోరణితో ఎప్పుడు ఇదే విధానాన్ని పాటిస్తున్నారని అన్నారు. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల రైతులని, ప్రజలని ఒకేవిధంగా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు పార్టీ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భరత్ తదితరులు పాల్గొన్నారు.



# వరదల పట్ల అప్రమతంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా జితేష్ వి. పాటిల్ కలెక్టర్ అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్ లు ,ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఇరిగేషన్ అధికారులు మరియు జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు మరియు వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులు అన్ని ప్రాజెక్టుల వద్ద ఇసుక బస్తాలు అందుబాటులో ఉంచాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రాజెక్టుల వద్ద గేట్లు తెరుచు సమయం ముందుగా క్రింద ఉన్న గ్రామాలకు తెలియజేయాలని ఆదేశించారు. నీరు క్రిందకి వదిలిన వెంటనే తాసిల్దారులు, ఎంపీడీవోలు అన్ని గ్రామాలకు చాటింపు ద్వారా తెలియజేయాలని, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. ప్రతి గ్రామాలలో పునరావాస కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. అన్ని గ్రామాలలో మరమ్మతులకు గురైన బ్రిడ్జిలు గుర్తించి వాటికి తగిన మరమ్మత్తులను సత్వరమే పూర్తి చేయాలని తెలిపారు. వరద సాయం కు కావలసిన పనిముట్లు లైట్లు, మైకులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ సెక్రెటరీ కి మైకు మరియు టార్చ్ లైట్ అందజేస్తామని తెలిపారు. తాసిల్దారులు అందరికీ వరద నష్టం పై ఇచ్చే పరిహారంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అన్ని మండలాల ఎంపీడీవోలు అప్రమత్తంగా ఉంటూ వరద అనంతరం గ్రామాల్లో కరెంటు మరియు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో తక్షణమే పారిశుద్ధ్యం చేపట్టి బ్లీచింగ్ చెయ్యాలని తెలిపారు. వరద బాధితులకు కావలసిన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వరద బాధితులకు పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు కల్పించాలని తాసిల్దారులను ఆదేశించారు.వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అవసరమైతే హెలికాప్టర్ మరియు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. దీనికిగాను సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మణుగూరు,భద్రాచలం, అశ్వరావుపేట,మరియు చర్ల లో బోట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఇద్దరికీ లొకేషన్ మరియు వరద సంబంధించిన సమాచారం పంపే విధంగా తగిన శిక్షణ ఇవ్వవలసిందిగా తెలిపారు. అధికారులందరూ శ్రద్ధతో తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వరద సహాయానికి కావలసిన పరికరాలు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు నివేదిక సమర్పించాలని తెలిపారు.

# పేద విద్యార్థినీలకు సైకిళ్లు పంపిణీ

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**

ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రోటరీ క్లబ్ వారి సహాయంతో పేద విద్యార్థినీలకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీలకు సైకిల్లు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వెంట రోటరీ క్లబ్ సభ్యులు చంద్రమౌళి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, స్థానిక మండలాధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గిరుక రాజు ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఎలీషా, యువ నాయకులు జనపరెడ్డి రుద్వేగ్ రెడ్డి, టిపిసిసి మాజీ జనరల్ సెక్రటరీ మార్నెని వెంకటేశ్వర్ రావు, మండల, గ్రామస్థాయి నాయకులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి



-ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి
-ఉత్సాహంగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో హౌజ్ ఎలక్షన్స్







**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
ప్రజాస్వామ్య దేశాలలో ఎన్నికలు కీలకంగా వ్యవహరిస్తాయని,ఎన్నికల ద్వారానే సమర్థ పాలన కొనసాగుతుందని, ప్రజలకు కావల్సిన అభివృద్ధి ఫలాలను అత్యధికంగా అందజేయవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణ శివారు లోని కొండూర్ క్రాస్ రోడ్డు వద్ద గల అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో ఎన్నికల ప్రోటో కాల్ పాటిస్తూ హౌజ్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై హౌస్ ఎలక్షన్స్ ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్య దేశంలో పెద్దన్న పాత్ర పోషిస్తుందని, ప్రజల మనోభావాలకు దర్పణం అని చెప్పారు. ఎన్నికల ద్వారానే ప్రజలు వారికి కావల్సిన అవసరాలను తీర్చుకోగల్గుతారని అన్నారు. ఉత్తమమైన వ్యక్తిని ఎన్నుకోడానికి,బలపర్చడానికి ఒక అత్యుత్తమ వేదిక అని చెప్పారు. ప్రజాస్వామ్య దేశంలో ఓట్లు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని,నాయకుల భవితవ్యాన్ని తేల్చి చెప్పేది ఎన్నికే అని అన్నారు.విద్యార్థులకు ప్రాథమిక దశనుండే ఎన్నికల పట్ల అవగాహన కల్పించడానికి ..విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం సైతం రెట్టింపు ఉత్సాహంతో పాఠశాలలోని వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్లకు ఎన్నికలు, ఎన్నికల వాతావరణం కల్పించే విధంగా నిర్వహించడం కొనసాగినదని చెప్పారు. పాఠశాలలోని "తేజస్", "సరస్", "ధృవ" "లక్ష్య" విభాగాలకు బాలబాలికలకు వేరు వేరుగా ఎన్నికల పోటీలను నిర్వహించడం జరిగినదని తెలిపారు.ప్రారంభానికి ముందగా విద్యార్థులకు ఎన్నికల విశిష్టత,ఓటు హక్కు నిర్వర్తించే తీరు స్పష్టంగా తెలియజేశారు. పాఠశాలలోని "తేజస్", "సరస్", "ధృవ" మరియు "లక్ష్య" విద్యార్థులు నాయకత్వ లక్షణాలను బలపర్చడానికై ప్రత్యేక నాటికను రూపొందించి ప్రదర్శించి సభికులను ఆహుతలను చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు వారి ఉత్సాహాన్ని ప్రదర్శించి పోటీలో పాల్గని కేటాయించిన గుర్తులను ప్రచారం చేసుకొని ఓట్లను అభ్యర్తించారు. ప్రత్యేకంగా వారు ప్రదర్శించిన "ఓటు - విలువైన హక్కు", "ఓటు వేయకపోతే కోల్పోతాం - మన హక్కు" నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం ముట్టడి
-విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దాకా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఉద్యమాలు ఆగవు



**తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రేపు ఉదయం ఆర్డిఓ కార్యాలయంను ముట్టడించాలని విద్యార్థి సంఘాలు పిలుపునివ్వడం జరుగుతుందని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ముట్టడికి గల కారణాలు నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ
1.సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, దుప్పట్లు,బట్టలు, ట్రంకు పెట్టెలు,ప్లేట్లు అందించాలని, 2.బకాయిలో ఉన్న మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని 3.ప్రభుత్వ జూనియర్ కళాశాల గాంధీ పార్కు స్కూల్ నూతన భవనాన్ని త్వరగా ప్రారంభించాలని 4.ప్రభుత్వ పాఠశాలలో అధిక బడ్జెట్ నిధులను కేటాయించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని 5.ప్రైవేట్ పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి అధిక ఫీజులను నియంత్రించాలని మొదలగు డిమాండ్లతో జులై 20న, మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పత్రిక ప్రకటన తెలియజేస్తూ ఇట్టి కార్యక్రమంకు విద్యార్థి సంఘాలతో పాటుగా విద్యార్థులు మరియు విద్యార్థి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మిర్యాలగూడ ఎస్ఎఫ్ఐ డివిజన్ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.

## రామన్నగూడెంలో ఘనంగా రైతు సంబరాలు





-రైతు రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి. మహబూబ్ ఖాన్ మండల బీసీసీ అధ్యక్షులు గుండా గాని వెంకన్న

**తరంగాలు న్యూస్ నర్సింహులపేట**
నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం గ్రామం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి. మహబూబ్ ఖాన్ మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి సీఎం రేవంత్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం ఎండి. మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ ...2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీఆర్ రూ. 28వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారు. ప్రతి రైతు రుణ వియుక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం రుణమాఫీ పేరుతో కెసిఆర్ లాగా మాటలు చెప్పి రైతులను మభ్య పెట్టడం లేదు. రైతు ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడానికి రెండు లక్షల రుణమాఫీ ఆమె నిలబెట్టమని సగర్వంగా కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పుకునే అవకాశం వచ్చింది అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒకే విడుతల 31 వేల కోట్లతో రుణమాఫీ చెయ్యలేదు. కానీ మన రాష్ట్రం ముఖ్యమంత్రి రుణమాఫీ చేస్తున్న సందర్భంగా వారికి రామన్నగూడెం రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బేతమల్ల వెంకన్న,అబ్బోరి అశోక్ రెడ్డి, మంద చిన్న వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, దుండి సారయ్య, కుజల సర్వేష్, ఎండి. జానీ, యాకుబ్ జాని, శంకర్,దేశపాకవెంకన్న, ఉప్పుల శీను, గుడిశాల రమేష్ చలమల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనాథ శరణాలయంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్టు చైర్మన్ మోత్కూరి రాము తెలిపారు.శుక్రవారం శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు ద్వారా ట్రస్టు సభ్యులు వీరేందర్ పద్మ దంపతుల కుమార్తె చిరంజీవి శిరీష దంపతుల కుమారుడు శివాన్ష్ కృష్ణ ద్వితీయ జన్మదినం పురస్కరించుకుని స్పందన మానసిక అనాథ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జన్మదిన వేడుకలు లక్షలు ఖర్చుపెట్టి జరుపుకుంటున్న ప్రస్తుత రోజులలో ఇలా అనాథల కడుపు నింపడం చాలా ఆనందదాయకం అని స్పందన అనాథ శరణాలయం నిర్వాహకులు ట్రస్టుకి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ మోత్కూరి రాము, ప్రధానకార్యదర్శి కంచనకుంట్ల పద్మజ , సభ్యురాలు దాసరి రజిత, బాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సంపత్ భౌతిక దేహానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళి



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన సాతుపల్లి సంపత్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సంపత్ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న,మార్నేని వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper

# గ్రామీణ అభివృద్ధికి నాబార్డ్ మూలస్తంభం











**-వ్యవసాయాన్ని ప్రోత్సహించడం నాబార్డ్ ప్రథమ లక్ష్యం**
**-ఘనంగా నాబార్డ్ 43 వ్యవస్థాపక దినోత్సవం**
**-అందరికీ శుభాకాంక్షలు తెలిపిన టెస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

**తరంగాలు/హైదరాబాద్:** గ్రామీణ అభివృద్ధికి నాబార్డ్ ఒక మూలస్తంభంగా ఉంది అని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు.నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) 43 వ్యవస్థాపక దినోత్సవ వేడుకలని పురస్కరించుకుని ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో నాబార్డ్ సీజీఎం సుశీల చింతల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ రామకృష్ణ రావు తో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అందరికీ నాబార్డ్ 43 వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.నాబార్డ్ జూలై 12, 1982న స్థాపించబడి రూరల్ ఏరియాలోని రైతాంగానికి ప్రజలకు ఎంతో సేవలు అందజేస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాలకు అవసరమైన నిధులను సహకర బ్యాంకులు మరియు వాణిజ్య బ్యాంకుల ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 3.5 లక్షల కోట్లు రి ఫైనాన్స్ రూపంలో అందజేస్తుంది. టేస్కబ్ మరియు 9 జిల్లాల సహకార బ్యాంకులు ఆత్మ నిర్భర్ పథకంలో భాగంగా దాదాపు 460 కోట్ల ఋణ సదుపాయం పొందగలిగాయి.గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించడం నాబార్డ్ యొక్క ప్రథమ లక్ష్యం అని అన్నారు.అభివృద్ధి విధులలో గ్రామీణ బ్యాంకులు అభివృద్ధి కార్యక్రమాల కోసం కార్యాచరణ ప్రణాళికలను అభివృద్ధి చేయడంలో నాబార్డ్ ఎప్పుడూ ముందు ఉంటుంది అన్నారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం దాదాపు 10వేల కోట్లు పైన పాడ్యమి, ఆయిల్ పామ్ తోటలు,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,మాన్ ఊరు మన బడి, చెక్ డ్యాం,గోదాముల వంటి ప్రాజెక్టులకు నాబార్డ్ సహకారం అందిస్తుందన్నారు. సిజిఎం సుశీల ఆధ్వర్యంలో గడిచిన రెండున్నర సంవత్సరాల నుండి ఎన్నో మంచి పథకాలు,కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో అందజేస్తున్నారు.నాబార్డు ఇంకా ఎన్నో మరెన్నో ఇలాంటి దినోత్సవాలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ జనరల్ మేనేజర్ అంజనీ మిశ్రా, ఐకార్, ఐఐఎమ్మార్ డైరక్టర్ తారా సత్యవతి, ఎజి హబ్ ఎండీ కల్పన, ఇదే సీఈఓ సెంథిల్,ఏపీజీవీబీ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి, టేస్కబ్ సిజిఎం జ్యోతి,నాబార్డ్ అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఘరానా దొంగ అరెస్టు - భారీగా బంగారం స్వాధీనం

**-పనిచేస్తున్న షాపులోనే 800 గ్రా చోరీ**






**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** బంగారం కరిగించే షాపులో నమ్మకం అనే ముసుగులో పనిచేస్తూ అదును చూసి భారీ మొత్తంలో బంగారాన్ని చోరీ చేసిన ఘరానా దొంగను సిసిఎస్,మట్వాడా పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. పోలీసులకు పట్టుబడిన ఈ దొంగ నుండి పోలీసులు సుమారు 52 లక్షల విలువగల 700 గ్రాముల బంగారు బిస్కెట్లతో పాటు ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘరానా దొంగ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపీఎస్ వివరాలను వెల్లడిస్తూ మహారాష్ట్ర సాంగ్లీ జిల్లా, సాల్సింగే తాలూకా, భాగ్యనగర్ ప్రాంతానికి చెందిన 30 సంవత్సరాల సురేష్ లక్ష్మన్‌బాద్ ఒంటరిగా జీవిస్తూ బంగారం వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. ఈ వ్యాపారం ద్వారా వచ్చే ఆదాయంతో నిందితుడు త్రాగుడు, సట్టా, మట్కా లాంటి జూదాలను బానిస మారి అప్పుల పాల్కె కొద్ది రోజులు ఉపాధి కోసం ప్రయత్నించగా ఉపాధి దొరకపోవడంతో స్వంతంగా పిజ్జా వ్యాపారాన్ని కొద్ది రోజులు నిర్వహించి జల్సాల కారణంగా నిందితుడు మరోమారు ఈ వ్యాపారంలో నష్టపోయాడు. తాను చేసిన అప్పుల తీర్చాలంటే ఎద్కైనా బంగారం దుకాణంలో కొద్ది రోజులు నమ్మకంగా పనిచేసి అదును చూసి షాపులోని పెద్ద మొత్తంలో చోరీ చేసి దానిని అమ్మగా వచ్చే డబ్బుతో అప్పులు తీర్చి జల్సాలు చేయాలని నిందితుడు నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా తనకు పరిచయస్తుడి ద్వారా వరంగల్ నగరంలోని విశ్వకర్మ వీధిలో బంగారం కరిగించే బట్టి వ్యాపారాన్ని నిర్వహిస్తున్న సంజయ్ వద్ద నిందితుడు మే నెల 24తేదిన పనిలో చేరాడు. కొద్ది రోజులు నిందితుడు ఎంతో నమ్మకంతో పనిచేస్తూ దుకాణం యజమానికి పూర్తి నమ్మకస్తుడిగా మారడంతో బట్టి దుకాణం యజమాని సంజయ్‌కి నిందితుడిపై నమ్మకం వుంచి షాపు సంబంధించిన తాళాలు అందజేసి బయటి వెళ్ళేవాడు.ఈ క్రమంలో నిందితుడు పనిచేస్తున్న దుకాణంలో కరిగించేందుకు పెద్ద మొత్తంలో బంగారం షాపులోకి రావడంతో నిందితుడు షాపులో వున్న బంగారాన్ని చోరీ చేసేందుకు సిద్దపడ్డాడు. నిందితుడు అదును చూసి గత నెల జూన్ 14 వ తేదిన షాపు యజమాని సంజయ్ పనిపై బయటకి వెళ్ళడంతో నిందితుడు షాపులోని సిసి కెమెరాలను అపివేసి దుకాణంలో వున్న ఎనిమిది వందల గ్రామాల బంగారాన్ని చోరీ చేసిన అక్కడి నుండి పారిపోయినాడు.జరిగిన దొంగతనంపై షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసారు. సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి ఆధ్వర్యంలో సిసిఎస్, మట్వాడా ఇన్స్‌స్పెక్టర్లతో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పోలీసుల వద్ద వున్న టెక్నాలజీ వినియోగించుకోని పోలీసులు నిందితుడి కదలికలపై నిఘా కొనసాగించారు. ఈ నిఘాలో భాగంగా నిందితుడు చోరీ సోత్తును అమ్మేందుకు గురువారం రోజు అనగా జుల్కె 18వ తేదిన సికింద్రబాద్ నుండి విజయవాడకు రైలులో ప్రయాణిస్తున్నట్లుగా నమ్మకమైన సమచారం పోలీసులకు రావడంతో గురువారం రోజు సాయంత్రం 6.30 గంటలకు వరంగల్ రైల్వే స్టేషనలో నిఘా పెట్టిన పోలీసులు నిందితుడు ఫ్లాట్‌ఫారంపై మంచినీటి బాటిల్ కొనుగోలు చేస్తూండగా నిందితుడిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా చోరీ సోత్తును గుర్తించిన పోలీసులు నిందితుడుని అరెస్టు చేసి విచారించగా చోరీ అనంతరం నిందితుడు తన స్వగ్రామానికి వెళ్ళి మూడు రోజుల అనంతరం తన వద్ద వున్న ముద్ద బంగారాన్ని అమ్మేందుకు కష్టమవుతుందని పూణేలోని నస్రాపూర్‌లో బంగారాన్ని కరిగించే బట్టి వ్యాపారం నిర్వహిస్తున్న తన మిత్రుడ్కెన సూరజ్ తానాజీ యాదవ్ ఆలియాస్ పింటు వద్ద చోరీ సోత్తు బంగారాన్ని కరిగించి వంద గ్రాముల చొప్పున ఎనిమిది బిస్కెట్లుగా మార్చి అందులో వంద గ్రాముల బంగారాన్ని సూరజ్ తానాజీ యాదవ్ ఆలియాస్ పింటుకి అమ్మినాడు. మిగిలిన 700 గ్రాముల బంగారాన్ని నిందితుడు నాగ్‌పూర్, అమరావతి, ముంబాయి,పూణే, హైదరాబాద్ ప్రాంతాల్లో అమ్మేందుకు యత్నించగా బంగారం అమ్ముడు పోక పోవడంతో నిందితుడు బంగారాన్ని విజయవాడలో అమ్మేందుకు రైలులో ప్రయాణిస్తున్న సమయంలో పోలీసులకు చిక్కాడు. అలాగే నిందితుడు తమ స్నేహితుడికి అమ్మిన వంద గ్రాముల బంగారాన్ని త్వరలోనే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ మీడియాకు వెల్లడించారు నిందితుడిని సకాలంలో పట్టుకొని భారీ మొత్తంలో బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్‌రాజు, వరంగల్ ఏసిపి నందిరాంనాయక్, సిసిఎస్, మాట్వాడా ఇన్స్‌స్పెక్టర్లు అబ్బయ్య, గోపి, ఏఏఓ సల్మాన్‌పాషా, మట్వాడా క్రైమ్ ఎస్.ఐ విఠల్, ఏ.ఎస్.ఐ శివకుమార్, హెడ్‌కానిస్టేబుళ్ళు నజీం పాషా, ఆహ్మద్, జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేఖర్, ఐటీ కోర్ సిబ్బంది ప్రవీణ్, నగేష్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

---

# స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ ఋణమాఫీ డ్రామా

**-బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్**



**తరంగాలు /సంగెం** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నుండి మంత్రుల వరకు ఎమ్మెల్యేల నుండి కార్యకర్తల వరకు కాంగ్రెస్ నేతలు,కాంగ్రెస్ నాయకులు ఏమి సాధించారని, తెలంగాణకు ఏమీ ఒరగబెట్టారని తెలంగాణ వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారని బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మండి పడ్డారు. రైతు రుణమాఫీలో రైతులను మోసం చేసినందుకా, ఖరీఫ్ ప్రారంభమై ఇన్ని రోజులైనా రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా ఎగ్గొట్టినందుకా, వరి ధాన్యానికి రైతులకు కనీస మద్దతు ధరపై 500 బోనస్ ఎగ్గొట్టినందుకా ఈ సంబరాలని అన్నారు. ముమ్మాటికి జడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఈ రైతు రుణమాఫీ డ్రామా ఆడుతున్నారని అన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు, రైతు కూలీల పరిస్థితి అగమ్యో గోచరంగా ఉందని అన్నారు. రైతు రుణమాఫీ ఒకేసారి 2 లక్షలు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఫస్ట్ విడత లక్ష రూపాయల లోపు చేయడం ఏందని విమర్శించారు. మీరు ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను చూచా తప్పకుండా ఎలాంటి కొరివిలు పెట్టకుండా అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రజలను, రైతులను, రైతు కూలీలను ఓట్లు అడగాలని లేనిపక్షంలో తెలంగాణ ప్రజలు, రైతులు, రైతు కూలీలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.

# విద్యా వ్యవస్థలో సరికొత్త విధానం

**-3వ తరగతి వరకు అంగన్ వాడీల్లోనే ప్లేస్కూల్ తరహా బోధన..**
**-4 నుంచి సెమీ రెసిడెన్షియల్స్.. విద్యార్థులకు రవాణా సదుపాయం..**
**విద్యావేత్తలతో చర్చించి ప్రణాళికలు రూపొందిచాలని విద్యాశాఖకు ముఖ్యమంత్రి ఆదేశాలు**



**తరంగాలు హైదారాబాద్/హన్మకొండ ప్రతినిధి**
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా సరికొత్త విధానంతో ముందుకు వెల్లాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇతర అధికారులకు సీఎం సూచించారు. ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కు సమాంతరంగా అన్ని చోట్లా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ పై విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎం ఈ మేరకు సూచనలు చేశారు.అంగన్ వాడీలకు సింగిల్ టీచర్చిన్న పిల్లలకు సొంత గ్రామాల్లోనే సౌకర్యవంతంగా ఉండేలా ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంగన్ వాడీలలో ఇప్పుడున్న సిబ్బందికి అదనంగా విద్యా బోధన కోసం ప్రత్యేకంగా ఒక టీచర్ నియమించేలా ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.రెసిడెన్షియల్స్ కు రవాణా సదుపాయం 3వ తరగతి వరకు అంగన్ వాడీ ప్లే స్కూల్ లో బోధన తర్వాత విద్యార్థులు 4వతరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కు వెళ్లివచ్చేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని సీఎం సూచించారు.విద్యావేత్తలతో చర్చించాక పైలట్ ప్రాజెక్టురాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ప్లే స్కూల్, సెమీ రెసిడెన్షియల్ విధానాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడానికంటే ముందే విద్యా వేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని విద్యా శాఖను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యావేత్తల సూచనలను బట్టి ముందుగా ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు ఉండాలని సీఎం చెప్పారు. సీఎస్ఆర్ ఫండ్స్ తోనూ..పాఠశాల్లో వసతులు, సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వ నిధులతోపాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ( సీఎస్ఆర్) ఫండ్స్ పైనా దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. వీటితోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# ప్రకటనల పేరుతో విద్యను వ్యాపారం చేస్తున్న యజమాన్యాలు

**-నమ్మిస్తూ మోసం చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న విద్యా సంస్థలు**
**- కే వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
రాంనగర్ సుందరయ్య భవన్ లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్) ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకటన విడుదలచేశారు. హనుమకొండ,గ్రేటర్ వరంగల్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కే వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు.నగరంలోని ప్రైవేట్ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అనేక రకాల రాయితీలు ఇస్తామని ప్రకటనల పేరుతో విద్యను వ్యాపారం చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తూ నమ్మిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న యజమాన్యం ఎన్నిసార్లు పత్రికా ప్రకటనలు, తల్లిదండ్రుల వినతులు స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎన్ని వినతి పత్రాలు, ఇచ్చిన వీరి యొక్క దోపిడి ఆగడం లేదు అని ఆయన అన్నారు అంతేకాకుండా ఫీజులు బకాయిల పేరుతో స్టడీ సర్టిఫికెట్స్, ఇవ్వకుండా ఫీజు చెల్లిస్తేనే ఇస్తామని సంవత్సరాల తరబడి విద్యార్థులని వేధిస్తూ పాఠశాలల చుట్టూ తిప్పుతూ అనేక రకాల మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఫీజులు చెల్లించలేని తల్లిదండ్రులను కమిట్మెంట్ ప్రకారం కట్టాల్సిందే అని ఉకుంజారి చేస్తున్నారు అయినా ఈ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం పై ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ అధికారులు జిల్లా విద్యా శాఖాధికారి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా చూస్తున్నారు అని ఆయన అన్నారుఇప్పటికైనా ప్రైవేట్ యజమాన్యం వైఖరిలో మార్పు వచ్చి విద్యార్థులను వేధించకుండా చూడాలన్నారు. పై చదువుల కోసం ఎంసెట్ నీట్ అనేక రకాలుగా కౌన్సిలింగ్ జరుగుతున్న సమయంలో డబ్బులు రాబట్టడం కోసం అనేక రకాల ఇబ్బందుల గురి చేస్తున్నారు ఒక సందర్భంలో డబ్బులు ఇస్తామని చెప్పిన కాలం గడిచిపోయింది వడ్డీకి వడ్డీ ఇవ్వాలనే పద్ధతులలో కమిట్మెంట్ తో పాటు ఇవ్వాల్సిన అవసరం ఉన్న కూడ ఇవ్వడం లేదు.విద్యార్థుల పై చదువుల కోసం అందుబాటులో స్టడీ సర్టిఫికెట్స్ పాఠశాల యజమాన్యం తప్పనిసరి ఇవ్వాలని ఇవ్వని యజమాన్యాలపై సరియైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన చెపట్టాలి

**-బీసీలు అంటే బ్రిలియంట్ క్యాస్ట్**
**-మేమెంతో మాకంత వాటా కావాలి**
**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
బీసీలు దూరం కావడం కారణంగానే గత ఎంపీ ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ తగ్గిందని ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన సమగ్ర కుల గణన యాత్ర సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు అంటే బ్రిలియంట్ క్యాస్ట్ అని.. బ్యాక్ వార్డ్ క్లాస్ కాదని తెలిపారు. మనకున్న తెలివి ప్రపంచంలో ఎవరికి లేదని, దమ్ము ధైర్యం ఉన్న కులం బీసీ అని తేల్చి చెప్పారు.బీసీలు లెక్కలు తీయమంటే ప్రభుత్వాలు బాధ ఎందుకని ప్రశ్నించారు.గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోపు కులగణన చేపడతామని చెప్పినట్లు గుర్తు చేశారు.మాట ఇచ్చిన విధంగా బీసీ కులగణన చేపట్టి సీఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేనియెడల రెండున్నర కోట్ల బీసీ సమాజం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ మాట్లాడుతూ కులగణన చేపట్టే వరకు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెంట నడుస్తామని సృష్టము చేశారు. తక్షణమే కాంగ్రెస్ సర్కార్ కులగనన ప్రాసెస్ మొదలు పెట్టాలని కోరారు. లేనియెడల బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు పట్టిన గతే కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మా, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమటి అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి, బీసీ కులాల జేఏసీ రాష్ట్ర నాయకులు కుందారపు గణేష్ చారి, బాలగని బాలరాజ్ గౌడ్, సగర శేఖర్, ఎలకట్టి విజయ్ కుమార్, బోనగాని యాదగిరి గౌడ్, జనగాని శ్రీనివాస్, వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ సంఘము నాయకులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, డా. చిర్ర రాజు గౌడ్, తాళ్లపెల్లి సురేష్, కాసగోని అశోక్ గౌడ్, అరేగంటి నాగరాజు, యాకయ్య, శోభరాణి, పద్మజ, పంజల మధు,మారగోని రవి, కోలా ప్రతాప్ గౌడ్, తంగళపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-వైరా ఏసీపీ రెహమాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
**ఖమ్మం :**
ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో కురుస్తున్న వర్గాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు అప్రమత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా డివిజన్ పరిధిలోని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,అలాగే లోలెవల్ క్యాజువేల వద్ద ప్రవాహం ఎక్కువగా ఉంటే ప్రజలు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సిద్దంగా ఉండాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించినట్లు తెలిపారు. అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు,వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షాల వల్ల ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని ప్రయాణికులకు సూచించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలమయమయ్యే ప్రాంతాలలో రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా శిథిలమైన ఇళ్లు, బావుల వద్దకు వెళ్లరాదన్నారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద, కరెంటు ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. అత్యవసర సమయాల్లో స్థానిక పోలీస్ అధికారులకు కాని డయల్ 100కు ఫోన్‌చేయాలన్నారు.

## రాయల చంద్రశేఖర్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటు

**-నివాళులర్పించిన సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్(ప్రజా పంథా) వరంగల్ డివిజన్ కమిటీ**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు,కిసాన్ సంయుక్త మోర్చా(ఎస్ కే ఎం) తెలంగాణ ఇన్చార్జి కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రైలు ప్రమాదానికి గురై మరణించడం విప్లవ,ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అన్నారు. శుక్రవారం కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ను స్మరించుకుంటూ సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) వరంగల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ లోని చమన్ కోటలో వారి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ ప్రజా పోరాటాల్లో ,రైతాంగ పోరాటాల్లో 50 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం,కృషి చేశాడని, మొన్న రాత్రి ఊహించని విధంగా రైలు ప్రమాదంలో చంద్రశేఖర్ మరణించటం ప్రజా పోరటాలకు తీరని లోటని,చంద్రశేఖర్ ప్రజా పోరాటాలకు పెద్దపీట వేసి, పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పాలకులను, ప్రభుత్వాలను ప్రశ్నించి మచ్చలేని విప్లవ నాయకుడుగా ఎదిగిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకర పరిణామమని తెలిపారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అమరుడు రాయల రవన్న చూపిన మార్గంలోనే నమ్మిన సిద్ధాంతం కోసం తుదికంఠ నిబద్ధత తో ఉన్నటువంటి ఆదర్శ కమ్యూనిస్టు రాయల చంద్రశేఖర్ అని గుర్తు చేశారు.అలాంటి వారిని కోల్పోవడం విప్లవ ఉద్యమానికి తీరని లోటు అని,ఖమ్మం జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో తిరుగుతూ అనేక రైతాంగ పోరాటాలను నిర్మించి,నాయకత్వం వహించాడు. అదేవిధంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏ.ఐ.పీ.కే.ఎస్) రాష్ట్ర అధ్యక్షుడిగా వారు కొనసాగుతున్నారు. ఇలాంటి తరుణంలో ఆయన మరణించడం విప్లవకారులకు,విప్లవోద్యమానికి పూడ్చలేని లోటన్నారు. ఎంతోమంది నీతి ,నిజాయితీ, నిబద్ధత కలిగిన కార్యకర్తలను తయారుచేసి విప్లవోధ్యమానికి అందించిన ఘనత రాయల చంద్రశేఖర్ కే ఉన్నదని తెలిపారు.వ్యవస్థ మార్పు కోసం జరిగే ప్రతి పోరాటంలో చంద్రశేఖర్ జీవించే ఉంటారని,ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు మైదం పాణి,సాబిరికాని మోహన్, భైరబోయిన ఐలన్న, ఇనుముల కృష్ణ, కిషోర్, రాజేందర్, బాబు, జనార్ధన్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# సినిమా రిలీజ్ వేళ.. సోషల్ మీడియాలో సెగలు రేపుతోన్న నభా నటేష్



నభానటేష్ ఇప్పుడు మళ్లీ సినిమాలతో బిజీగా మారింది. నన్ను దోచుకుందువటే సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలతో ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది ఈ చిన్నదిఆతర్వాత పూరిజగన్నాథ్ దర్శకత్వం వహించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో ఈ బ్యూటీ సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను అలరించింది. ఈ సినిమాలో తన అందంతోనూ మెప్పించింది ఈ ,ముద్దుగుమ్మఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేసిన నాభా నటేష్ కు ఆతర్వాత ఆశించిన స్థాయిలో సక్సెస్ దక్కలేదు. దాంతో మెల్లగా ఈ అమ్మడికి ఆఫర్స్ తగ్గాయి. ఒక్క హిట్ కొడితే తిరిగి ట్రాక్ లోకి వస్తుంది అనుకునేలోగా ప్రమాదానికి గురైంది.ప్రమాదం కారణంగా సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. ఇక ఇప్పుడు కోలుకొని సినిమాలు చేస్తుంది. తాజాగా డార్లింగ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందు వచ్చింది. అయితే సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా నభా నటేష్ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు అభిమానులను అలరిస్తున్నాయి. ఈ ఫోటోల్లో నభా తన అందాలతో కవ్వించింది. ఈ బ్యూటీ అందాన్ని పొగుడుతూ.. కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.




# రాజ్‌తరుణ్ కొత్త సినిమా పురుషోత్తముడు

ఒక వైపు లావణ్య వివాదం నడుస్తుంటే.. మరోవైపు తన సినిమాలను టాలీవుడ్ యువ నటుడు రాజ్ తరుణ్ చకచకా పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే భలే ఉన్నాడే సినిమాతో బిజీగా ఉన్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పురుషోత్తముడు'. ఈ సినిమాకు రామ్ భీమన దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఒక గ్రామం కోసం.. అందులో ఉన్న ప్రజల కోసం డబ్బున్న ఒక కుర్రాడు.. తన అంతస్తును, హోదాను పక్కనపెట్టి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. చూస్తుంటే మహేశ్ బాబు శ్రీమంతుడు వైబ్‌లు వస్తున్న కొత్తగా ఉంది. ఇక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టీజర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో హాసిని సుధీర్ కథానాయికగా నటిస్తుండగా.. మురళీశర్మ, కౌసల్య, ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సంగీతం: గోపీ సుందర్, రచన-దర్శకత్వం: రామ్ భీమన.



# ఇస్మార్ట్ శంకర్ హిట్ సౌండ్‌ని డబుల్ ఇస్మార్ట్ రిపీట్ చేస్తుందా.?

మార్ ముంత, చోడ్ చింత అని పూరి అండ్ టీమ్‌ని చూసి చెప్పే టైమ్ వచ్చేసిందా? డబుల్ ఇస్మార్ట్ పాటలే కాదు, జరుగుతున్న బిజినెస్ కూడా పాజిటివ్‌గానే వినిపిస్తోంది. ఏకంగా పుష్పరాజ్ అప్పుడెప్పుడో లాక్ చేసుకున్న టైమ్‌కి ల్యాండ్ కావడానికి రెడీ అవుతోంది డబుల్ ఇస్మార్ట్. ఇస్మార్ట్ శంకర్ హిట్ సౌండ్‌ని డబుల్ ఇస్మార్ట్ రిపీట్ చేస్తుందా.డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకి, పూరి కనెక్ట్స్ కీ మధ్య ఉన్న గత ఇష్యూలను పక్కనపెడితే.. డబుల్ ఇస్మార్ట్ కి మాత్రం తెలుగు రాష్ట్రాల్లో మంచి బిజినెస్ జరిగిందనే టాక్ వినిపిస్తోంది.దాదాపు 50 కోట్ల రూపాయల ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగిందని వార్తలు గట్టిగా వైరల్ అవుతున్నాయి. రామ్ కెరీర్‌లో మంచి నెంబర్ చూసిన సినిమాగా డబుల్ ఇస్మార్ట్ రికార్డు క్రియేట్ చేసుకుంటుందా.?స్టార్టింగ్‌లో అంతంత మాత్రం బజ్‌తోనే సాగింది డబుల్ ఇస్మార్ట్ జర్నీ. కానీ పుష్ప2 రిలీజ్ కావాల్సిన ఆగస్టు 15 మీద ఖర్చీఫ్ వేసినప్పటి నుంచీ క్రేజ్ మొదలైంది.విడుదలవుతున్న పాటలు కూడా సినిమా మీద హోప్స్ పెంచుతున్నాయి. కంటెంట్ కూడా ఇంతే జోరుగా ఉంటే మాత్రం సినిమా క్లిక్ కావడం ఖాయం అనే బజ్ స్ప్రెడ్ అవుతోంది. పడ్డ ప్రతిసారీ లేవడం డాషింగ్ డైరక్టర్ పూరి జగన్నాథ్‌కి అలవాటే.ఈ సారి ఆయన లేస్తే సరిపోదు, రామ్ కెరీర్‌ని కూడా లైన్లో పెట్టాలి. అప్పుడే బొమ్మ బ్లాక్ బస్టర్ టాక్ వచ్చేది. ఫస్ట్ పార్టుకి ప్లస్ అయిన తెలంగాణ యాక్సెంట్, మాస్ కంటెంట్.. డబుల్ ఇస్మార్ట్ కి పే చేస్తుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ.

# ప్రభాస్‌తో అను రాఘవపూడి జత

## ఫౌజీని తెరకెకకించే యత్నాలు

టాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరో అంటే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అని చెప్పక తప్పదు. ఏడాదికి రెండు సినిమాలను విడుదల చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2తో పాటు కల్కి పార్ట్, రాజా సాబ్, స్పిరిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేయడానికి కనీసం ఇంకో సంవత్సరం అయిన పడుతుంది. అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్ మరో టాలీవుడ్ దర్శకుడికి ఒకే చెప్పిన విషయం తెలిసిందే, పడి పడి లేచే మనసు, సీతారామం, అందాల రాక్షసి చిత్రాల ఫేమ్ హను రాఘవపూడితో 'ఫౌజీ' అనే మూవీ ఒకే చేశాడు ప్రభాస్. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. ఈ సినిమా అక్టోబర్ చివరి వారంలో లేదా, నవంబర్‌లో షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తుంది. యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబోలో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాను మొదట 2024 చివరిలో షూటింగ్ ప్రారభించనున్నట్లు చిత్ర దర్శకుడు ప్రకటించాడు. అయితే 'స్పిరిట్' ప్రీ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పడుతుందని తెలుస్తుంది. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండడంతో ఆ స్థానంలో ఫౌజీ' సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాకు 'ఫౌజీ' అనే టైటిల్ అనుకుంటునట్టు తెలుస్తున్నది. ఫౌజీ అంటే సైనికుడు అని అర్థం. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారట. అందుకే ఈ టైటిల్ బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో దర్శకుడు అను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. ఇందులో కథానాయికగా మృణాళ్‌ఠాకూర్ ఖరారైనట్టు వార్తలు వస్తున్నాయి. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు.





Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**